SPECIAL COVID-19 ISSUE, SEPTEMBER 2020

A QUARTERLY LITERARY AND ART MAGAZINE

# TELESCOPE

WORD • IMAGE • SELF



A RETROSPECTIVE - SELECTED WORKS - BILINGUAL - PHOTOGRAPHS

TSWRDC, NIZAMABAD



Image: Fishing Net, Pakala Beach

# CONTENTS


1 Essay: A Breakthrough .01

2 Poetry: Let the 'I' Speak .02

3 Poetry: Corona Karthavyam .03

4 Poetry: Karuna Leni Corona .04

5 Poetry: Started Somewhere .05

6 Poetry: Yes, There is Fear .06

7 Poetry: Corona ne Kaani .07

8 Song : Corona Paata .08

9 Essay: Race .09

10 Poetry: The Awakening .11

11. Poetry: Neevevaro Telidu 11

12. Poetry: Etu Vaipu 12

13. Essay: Corona Kali 13 & 14

14. Essay: Enveloping Disaster 15

15. Poetry: Corona Kalakalam 16

16. Poetry: Nijame Kada Mithrama 17

17. Poetry: Osi Corona 18

18. Poetry: Oh Corona 19

19. Poetry: Corona vellu Sarena 20

20. Issue 2: September Release 21

*An Exclusive Issue on the Corona Pandemic*

*Image: Sunrise, Pakala Beach*

In December 2019, the novel Corona virus created momentary fears and threatened the whole world. Hailing from Wuhan as the SARS COV-2, it resulted in the outbreak of a respiratory illness known as COVID-19, smacking down human relations in professional and social aspects since the time lockdown came into effect to put Corona virus into the core of a pit dug! But it has awakened us about life both physically and specifically mentally. Yes, it is the one that provided both order and uncertainty. This Corona virus brought us overwhelming situations where one is scared to even take a step towards another place. Sanitizers, masks, immunity systems and nutritious food were chosen as fashion statements because we could be the victims of Covid-19 if we are not hygienic. It has not only opened the mouths of people to pray silently for the salvation from this dreadful Corona, but also the nose to smell the cultural fragrance of countries — that all of us are united and connected now. Many of the stars shining at the threshold that are nothing but the young minds on the quarantine display their luminescence till the farthest sky. Momentary fears of the depressed minds flew away.

# A Breakthrough:

## Package of 'YOU'niverse in Corona's Quarantine

This name Corona which was known to space scientists as the outermost hottest layer of evil enveloping the mother earth, is same in its nature (temperature) as a disease now. This gave a chance to turn rusted minds into lustrous ones, to renew our thoughts, to remember the value of relationships and understanding between communities, to calm down the busy sprinters in professions that there are many things important around us than money. This virus from novel species gave kids in lockdown a chance to become a junior scientists and helped them to live in the conquest of happiness in finding themselves and eventually, showing them a pathway to renew their perceptions towards destiny and design. Let us give thanks to this pandemic for stopping transportation while the earth was begging us to stop the pollution since longer time, for pointing to us the global decease, which made revaluations in many blind lives and also made us to see the world in many perspectives and the best of them is to be aware. There are flaws and shortcomings made known to us to test our strength.

Many experts suggest us to 'stop complaining over the things' on which we don't have control' as it takes able minded to be aware of this demon and noble hearted to be a good fighter. When a seed has already sprouted why look for a seed? When a bud has already bloomed, why still thinking about the bud! The caterpillar has transformed into a butterfly, I still shouldn't search for the caterpillar. The thief has evolved into a Valmiki but my perceptions never blinded me from seeing it. Our lives are never going to be the same they keep changing. Let us defeat this defeat by being aware. In three words we can sum up everything that is happening —we've learned about life: It goes on ...we discovered ourselves!

**SRAVANI MERRIPEDDA**

MSCs I year

# LET THE 'I' SPEAK



Image: Sunrise mornings, Nizamabad

DIVYA RANAMATHI
MPC II year

I am not a criminal of the country
I am a nurse to take care of my country
I am here to say the truth, I am Corona affected patient from my country
I am not here to judge people from whom I got Corona in my country
I am here to say, "don't see like criminals whose lives are in danger by Corona"
I am not here to give a lecture to the country
I am here to say, "stay home and save our country"
I am not an ordinary women, being a Pregnant, I worked for the country
I am here to state that till now I have served my fellow citizens of my country
I am not here to worry you about our country
I am here to say, "Bring awareness about Corona to our country"
I am not here to guide only my country
I am here to request globally to be safe, don't break the rules of the country
I am here to talk about the honesty of police, health workers of the country
I am not here to say follow the health department rules of the country
I am here to say follow the precautions to protect yourself, to save our country
I am not here to say to wage war with Corona patients of the country
I am here to say to do the war with Corona virus for the safety of our country
I am not here to say to secure the lives of Corona affected of our country
I am here to say not to blame them as Corona patients of our country
I am not talking as a Corona affected patient of the country
I am talking as a responsible citizen of my country.

Image: Near KBR Park, Jubilee Hills

# కరోనా కర్తవ్యం

కనుపాప గుర్తించలేని
"కరోనా కాష్మోర" నుండి నన్ను నేను రక్షించుకుంటూ
నా జాతిని కాపాడుకోవటంలో నావంతు ప్రయత్నం చేస్తాను
సమిష్టిగా ఉన్నా నేను వ్యష్టిగా మారి
శత్రువు ఆగడాలకు అడ్డుకట్ట వేస్తాను
సామాజిక దూరాన్ని పాటించి నాకు నేను
స్వీయ నిర్భందంగా(క్వరంటెన్‌గా) మారతాను
మన ఆత్మీయ బంధాలను మనసులో మరింతగా
భద్రపరచుకుంటూ బయట తిరగ కూడదనే
నియమాన్ని నిష్టగా పాటిస్తాను
మన 'శరీరాన్నే శత్రువు స్థావరంగా' చేసుకుంటుంది
దాని పన్నాగాన్ని పసిగట్టి పలుమార్లు శభ్రపరుచుకుంటాను
ఆ 'రహస్య విరోధి' ని వదిలించుకోవడం కొరకు
నాకు నేను రక్షణ కవచమౌతాను
నాకోసం ప్రభుత్వం చెపుతున్న ప్రతి మాటను శిరసావహిస్తాను
విధినిర్వహణలో వీరులవలే అనుక్షణం శత్రువుతో
పోరాటం చేస్తున్న సిబ్బందికి పాదాభివందనం చేస్తాను
ఈ మహమ్మారి మోగిస్తున్న మరణ మృదంగాన్ని
ముక్కలు చేయటానికి ప్రభుత్వానికి, అధికారులకు
అన్నివిధాలా సహకరిస్తాను
దేశ సౌభాగ్యం కోసం, నా జాతి ఆరోగ్యం కోసం
'నేను సైతం' నా కర్తవ్యాన్ని నెరవేరుస్తాను

**K. PADMA RANI**
JUNIOR LECTURER
TTWRJC, MEDAK

Image: Near Kuntala Waterfalls

# కరుణలేని కరోనా

అనుబంధాలను అడ్డు అనుకుని
ఆమడదూరంలో కాలంతోపాటు కలిసి నడుస్తూ
పవనంతో కలసి పరుగులిడుస్తూ
కంప్యూటర్‌ను కౌగలించుకుని
కన్నవారిని కాదనుకుని
విలువలను మరచి వీడియోగేమ్‌లతో
వేగంగా పయనిస్తున్న వెచ్చని లోకంలోకి
గుట్టు చప్పుడు లేకుండా గుమ్మంలోకి వచ్చి
పుష్పమట్టి జీవితాన్ని పుప్పొడిలా రాలగొట్టి
విచ్చుకున్న పెదవులపై విషాదాన్ని నింపి
కట్టలు తెంచుకున్న పయోనిధి జలంలా
జనులపైన జాలిలేక సుడిగుండంలా చుట్టుకుని
ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఉరుకులు పరుగులు పెట్టిస్తూ
అందరు ఉన్నా అనాథలను చేస్తూ
పక్కనే ఉన్నా పలకరింపు లేకుండా చేస్తూ
పంచభూతములను తన పిడికిలిలో బిగిస్తూ
ప్రపంచమంతా నిశబ్ద విషాదాన్ని నింపి
తనకెరుగనట్టు మెల్లగా తనువులను తను లాక్కుంటూ
అంబరమంత జీవితాన్ని అరక్షణంలో ఆవిరి చేస్తూ
" కాటు వేస్తున్న కరోనా- కరుణించు ఇకనైనా"

AKHILA GANGANOLLA
MSCs II year



Image :National Highway 53

# Started Somewhere

Stared somewhere, now it's everywhere
Corona is not lazy, it is crazy
that is why it is making humans diseasy!
Watching T.V, playing PUBG, getting bored
siblings started playing carom board!
Till this day, I saw a lot of hard work
that is faster than 5G network, there is not
even a small patchwork
Corona can kill, to fight you don't
need any special skill, not any expensive bill
you only need the power of will
Corona poses big and now family members
are getting close!
2020 starting with Australian forests
getting fired, now Corona has got hired
staying at home is making us tired!
Days are going slow
Love between family members is
getting a smooth flow!
There are real heroes of marvel
Doctors who keep your health well!
By itself the world is getting repaired
So, you got to get prepared!
Nurses are sacrificing their life
to keep guard your life...!

**P. ASHWINI**
MSCs I year



*Image :National Highway 53*

# YES, THERE IS FEAR...

P. BHAVANA
MPC I year

Yes, there is fear

yes, there is isolation

Yes, there is panic buying

yes, there is sickness

yes, there is even death.

But,

they say that in Wuhan after

so many years of noise, you can

hear the birds again.

Because of this malicious virus

I couldn't escape the waking dream

We can beat it together

# Covid -19

Its in our hands. Let's take care of each other.

Image: Sirnapally Fort

# కరోనానే కానీ...

కరోనా ప్రాణాలను తీసేదే కానీ

కానీ నదీ జలాల కాలుష్యాన్ని ఆపింది

వాతావరణ కాల్యుష్యాన్ని ఆపింది

మనిషి బాధ్యతను గుర్తు చేసింది కానీ

కానీ ప్రాణాన్ని మించి విలువైనది ఏముంది?

జాగ్రత్తలు పాటించి ప్రాణాన్ని కాపాడుకోండి

సమస్యలెదురైతే ఎదుర్కోవాలి

కాకపోతే ప్రాణాలకు ముప్పు

ఎదురైతే...

ధైర్యంగా ఉండాలి

ధైర్యంగా ఉండండి ప్రాణాలను కాపాడుకోండి

G. ANITHA
B.Com I year



Image: Sirnapally Fort

B. SHIRISHA
MSCs I year

# పాట

మాలో భయం నువ్వై
లాక్‌డౌన్ రీజన్ నువ్వై
తిరిగి పోవా నువ్వు ఇక్కడి నుండి
ఎన్నిరోజులని అన్నీ మూసేసి
ఉండాలి మేము నీకై ఇలా
చైనాలో పుట్టినావు ఇండియాకు వచ్చినావు
ఎపుడు నీవు తిరిగి వెళతావు
వచ్చినావే మాయరోగమా
జలుబు చేస్తే నువ్వేనమ్మా
తుమ్మితే కూడా నువ్వేనమ్మా
భయం అంతా నీపైనేనమ్మా
ఏం చెయ్యాలి నువ్వే చెప్పమ్మా



Image : Pakala Beach

MEHERUNNISA
MPC II year

# RACE

The race among the countries have started long back to reach the highest economical goal. A sudden break hindered the competitive race for all the countries. They kept their goal aside and started protecting human race. It is "Corona" that paused this race. But human race can't be paused. Necessary actions must be taken to continue it. Now we can only protect it by social distancing, sanitising, quarantining, and lock-downing the areas. The thought of schools and colleges brings out laziness in some students. We often think how nice it would be if schools come to us and what if teachers come home to teach. Have you ever dreamt that such a situation is going to come so soon? The Corona pandemic brought smart working system in education. This saves the time. There is good behind every bad.

Lockdown doesn't mean that we should keep ourselves idle. Today we are pollution free and breathing fresh air. We are living in cleanliness. It reminds us of olden days. Man was very dependent on artificial technology. But now we are able to use our own natural existing sources as human beings have the capacity to use the things according to convenience. The country's development also depends on proper usage of artificial intelligence. India now became the smart country. Many techniques existed already in the country. But due to lack of awareness, many people couldn't utilise them. Now, everything became easy from home.

Post Covid scenario: A new life starts on the planet. Though we may come across many complications, all the countries start with new ruling system. Changes would happen in health system, and lifestyle. The world now concentrates more on health system rather than economy. But many of them may lose their employment. Everyone will be cautious of their health. More than anything, every species will work with full potential to recover the loss. The race again resumes with new style. If the mankind works with this potential even after recovering loss for all the years, our country soon will win the race. Development is not meant about the rise in economic status, but it is about brining rich awareness of all techniques so that the country soon would become a smart country. If everyone are busy with their own work and earning for their own sake without care of others and surroundings, it brings about only professional and economic development but not the development of humanity. We must stop at one point and start to think about the facts that are giving comfort to us. We must think of our nature as a human being. I feel that the pandemic did not come to us as a threat but it came to us to awaken us about humans, their acts and most of all, humanity.



Image : Pakala Beach

# THE AWAKENING

## COVID-19 QUARANTINE IMPACT

**SRAVANI. MP**
MSCs I year

Here is a lass
mourning within: Alas!
What could be the chaos?
novel corona might be the cause:
Busted out by nostalgia a dawn
Trusted true warriors, enforced lockdown
rumours and set alarms filled us with freaks
shown grief also in the trajectory of thieves
obsession on sanitisers,
masks as fashion statement
smart life for kids to aged for edutainment
lass, now bursts out a smile and
got on her knees to pray
and then on her feet to carve herself
under the roof of hay
viewed this world from many
perspectives, suggests to be brave
And this star with her galaxy says:
We're connected, we're united
that's the enough strength
to crush this Corona!

D. SPANDANA

BZC I year

# నీవెవరో తెలీదు

నీవెవరో తెలీదు
నీ జాతి ఏంటో తెలీదు
నీ కులం, మతం ఏంటో తెలీదు
అయినా నీకోసం కష్టపడుతున్నాడు" రైతన్న"
రాత్రంతా సూర్యుడు ఓపికపడతాడు
కాబట్టే రోజంతా ప్రకాశిస్తాడు
రోజంతా చంద్రుడు ఓపికపడతాడు
కాబట్టే రాత్రవ్వగానే నిండుగా నవ్వుతాడు
అలాగే సంవత్సరం మొత్తం రైతు కష్టపడతాడు
కాబట్టే నీవు సంతోషంగా ఉంటున్నావు
జగతికి సూర్యుడు లేకపోతే వెలుగు లేదు
రేయికి చంద్రుడు లేకపోతే వెన్నెల లేదు
దేశానికి రైతు లేకపోతే మనిషికి మనుగడే లేదు
జీవితంలో నీకు ఎపుడో ఒకసారి
డాక్టరు, లాయరు, పోలీసు అవసరం అవుతారు
కానీ ప్రతిరోజూ నీకు మూడు పూట్ల
రైతు అవసరం అవుతాడు.

Image : Rainy day, Nizamabad



*Image : Rainy day, Nizamabad*

# ఎటువైపు?

ఉన్నంతలో రోజులు గడిపే పరిస్థితి ఒక వైపు
రోజూ గడవటం కోసం ఉన్న అవకాశాలను
ఏకరువు పెట్టే దుస్థితి మరొకవైపు
మనసు మూలన మిగిలిన మానవత్వానికి
స్వార్థపు పూత పూసి ముసుగు చాటున
క్లిక్‌మనిపించే చిత్రాలు ఒకవైపు
కన్న పేరు ఆకలితీర్చటానికి చిల్లుల అంగీ
చాటున ఆత్మాభిమానాన్నుంచి చేయి చాచి
ఫొటోలో బందింపబడే దీనత్వపు వైచిత్రి మరోవైపు
గడప దాటనివ్వని జాగ్రత్త శానిటైసర్లతో
బాధ్యతల్ని కడుగుతూ ఒక వైపు
గడప చేరాలనే లక్ష్యం ఎండ పడగ కింద చెమట
వాగులు ఈదుతూ నడక మరోవైపు
ఖాళీ పాత్ర కాలే కడుపు మృత్యువుతో
పోరాటం మరోవైపు
మనసు పొరలను తలచి ప్రేమ నవ్వులు
చిలికి అనుబంధాలను బలపరిచే "లాక్ " ఒక వైపు
మనసు కఠినం చేసి ఒకరినొకరు
కాచుకొంటూ మరుక్షణం బ్రతుకు తోటలో
"డౌన్" ఒక వైపు
ఈ బందీ ఇబ్బంది అయిన
లాక్‌డౌన్ అందరికీ ఒకటి గాదు గానీ
అన్నీ బంధాల్లో ఉన్న ఒకే ఒక ఆశ
రేపటి బతుకు వైపు...

M. POOJA
ZMC I year



Image : Beach at Dawn, Pakala

D. SATHVIKA
BZC II year

# కరోనా కలి

అమ్మా కరోనా ఎంత పని చేశావే!
నా ఇల్లునే జైలుగా మార్చి నా ఇంటికి నన్నే బందీగా చేశావు కదే!
నా బంధువులను గుమ్మం దగ్గరే ఆపేశావు కదే!
గువ్వలను గూటికి చేర్చి పక్షులను పంజరంలో బంధీ చేశావు
గర్భగుడిలోని దేవుళ్ళని వైద్యశాలకు మార్చావు
రక్షక భటులకు కంటిపై కునుకు లేకుండా చేశావు
అడుగు బయట పెడితే అంబరానికి చేర్చావు

అడుగు బయట పెడితే అంబరానికి చేర్చావు
ఇసుక వేస్తే రాలనంత జనాన్ని ఒక్క ఉదుటన జల్లెడ పట్టి
వేరుపరిచావు నీ కారణంగా ప్రాణం గాలిలో దీపంలా మారింది
ఎప్పుడు ఆరిపోతుందో ఎవరికీ తెలియని దీన పరిస్థితి నెలకొంది.
భూమి సూర్యుని చుట్టూ తిరుగుతుందోలేదో గానీ
గ్లోబంతా మూతికి మాస్క్ వేసుకుని కరోనా చుట్టూ తిరుగుతుంది
భయం గుప్పిట్లో నిద్రపోతూ క్షణక్షణానికి ఉలిక్కిపడి లేస్తూ
కంటికి కునుకు లేకుండా జనం ప్రశాంతతను కోల్పోయారు

అమ్మా కరోనా నీవనుకుంటున్నట్లు మూడు పొద్దులు
తిని పడుకుంటాము మట్టిని పువ్వుగా మార్చే మహాక్రతువులో
పాలు పంచుకుంటున్నాం నువ్వనుకుంటున్నట్టు ఏదీ ఆగిపోదు.
నాణేనికి ఇరువైపులా బొమ్మ బొరుసుల్లా ఒకవైపు

ఒకవైపు మృత్యు గీతాలాపనం మరోవైపు
అనుబంధాల లేపనం విచిత్ర పరిస్థితి ఆవిష్కృతమైంది
గడపదాటితే చాలు అదేదో లక్ష్మణరేఖ దాటినట్లుగా ఉంది
కంటికి కనిపించని క్రిమి కల్లోలం సృష్టిస్తుంది
కుళ్ళి కంపుకొడుతున్న కాలంలో సువాసనను వెదజల్లే
చిన్న మొక్కకావాలి, ఆకారం లేని ఓ కొత్త అవతారం
ప్రాణాల్ని మింగేస్తున్న వేళ కాపాడాల్సిన
అవతార పురుషుడెవరు? ఆ అవతార పురుషుడు
మనమే ఎందుకు కాకూడదు?

ఒకవైపు చూస్తే కొన్ని లాభాలు కూడా ఉన్నాయి
నీ వల్ల ప్రతీ ఇల్లు సంబురాల పందిరేసుకుంది
ఆత్మీయతను అల్లుకున్న పూల పొదరిల్లులా
ప్రతీ గడప మారింది గడియారంలో ముల్లులా
తీరిక లేకుండా తిరిగే మా నాన్నగారితో
కబుర్లు చెప్పుకోవడానికి బోలెడంత సమయాన్నిచ్చావు
అందుకే నీకు కృతజ్ఞతలు

రెక్కలొచ్చి పొరుగు దేశానికి ఎగిరి పోయిన పక్షులకు
ఒక్కసారిగా పుణ్యభూమిని కన్నతల్లిని గుర్తు చేశావు
కిక్కిరిసిన రోడ్లను విశాల పరచి కాలుష్యాన్ని పారద్రోలి
స్వచ్ఛమైన ప్రాణవాయువును ప్రసాదించావు
పంచభక్ష పరమాన్నాలతో పొద్దుపుచ్చే వారికి
గంజితోనైనా పూట గడిస్తే చాలు అనుకునేలా చేశావు

మద్యం మత్తులో తిరిగే మృగాలను మనుషులుగా చేసి
సంపాదనలో పడి పరిగెడుతూ
అలసిన బడుగు జీవులకు విశ్రాంతి కల్పించావు
బ్రతుకంతా "బ్రాండ్ల" వెనుకాల తిరిగే వారికి
రేపు ఎక్కి ఊరేగబోయే పాడెకు ఏ "బ్రాండు"
ఉండదని కళ్ళకు కట్టినట్లు చూపించావు

రక్తంతో తడిసిన భూమిపై
ప్రేమ విత్తనాలు విత్తటం నేర్పించావు
యాచకుడిని చులకనగా చూసే వారికి
యాచకుల అవస్థలు తెలిసేలా చేశావు

నీవలన లాభాలు కొన్నైనా నష్టాలు ఎన్నో
నీ వల్ల వినోదమంతా విషాద మైయమైంది
పిట్టల్లా రాలిపోతున్న జనం ఒంటరిగా ఖననమైపోతూ
చావు భయంతో బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నారు
సునామీలా కబళించే కరోనా విన్యాసంలో
నగరాలు పొర్మ్యాణుష్యంగా మారిపోతున్నాయి
కథ పూర్తి కాకుండానే పాత్రలు కనుమరుగవుతున్నాయా?
ఎవరో హఠాత్తుగా పిలిచినట్లు వెళ్ళిపోతున్నారా?
అవనినై మానవాళి కథ హఠాత్తుగా ఆగిపోనుందా?
ఈ యుగం సమాప్తి కానుందా?"

రెక్కల కష్టం నుంచి జారిపడిన చెమట చుక్కలు
బుక్కెడు బువ్వలా మరలా ఎన్నడు మారుతుందో?"
"కరుణ లేని కరోనా కర్కశంగా ప్రవర్తిస్తుంటే
పోరాడేందుకు ఆయుధమేది?"
రెక్కాడితేనే డొక్కాడని ప్రజలు ఈ ప్రళయాన్నెదుర్కొనేదెలా?
ఈ మరణ మృదంగానికి ముగింపెక్కడ?
పిడికెలు బిగించటం కాదిపుడు కావలసింది
గుప్పెళ్ళు విప్పటం కావాలిపుడు అప్పుడే వర్తమానం
చరిత్రగా మారే దుస్థితి నుంచి బయటపడుతుంది

"ప్రశ్నల వర్షం కురిపించే కాలానికి సమాధానమెక్కడ?"
తాళపు చెవి లేకుండా తాళం వేయబడుతుందా?
ఒకటి లేకుండా మరొకటి ఎలా ఉంటుంది?
తాళపు చెవి ఎక్కడ ఉందో వెదకడమే చేయవలసింది
దొరికే వరకు వెదికే ప్రయత్నాన్ని విరమించకూడదు
ప్రస్తుతం అది కనిపించనంత మాత్రాన లేనట్లు కాదు
కనిపించని శత్రువుతో పోరాడే మనిషిదే అంతిమ విజయం

ఇదొక నిశ్శబ్ద పోరాటం ఆయుధాల శబ్దమేదీ వినబడదు
మనుగడ కోసం మనిషి నిరంతరం పోరాడుతూనే ఉంటాడు
కోరికే శ్వాసగా మారి సంకల్పంలో పోరాడేలా చేస్తుంది
సంఘటితంగానే మనిషి పోరాటం విజయవంతమవుతుంది
మనిషి మేధస్సు దిగ్విజయంగా పలు సవాళ్ళనెదుర్కొంది
కంటికి కనిపించని కరోనా విసిరే సవాలు ఓ లెక్కేకాదు
ఇంట్లో బంధీగా ఉన్నంత మాత్రాన కరోనా గెలిచినట్లు కాదు

*Image: Rainy Sky, Makloor*

# ENVELOPING DISASTER

## An article on Corona Pandemic

MEHERUNNISA
MPC II year

No one can plan their birth. Neither can they plan to die royally. To be praised for many years even after one's death is something that everyone wishes for. One may also wish for more well-wishers to accompany them during their last riots or last walk of funeral procession. But if the case is reversed and the dead body is dragged by the unknown without any kith and kin by the side to care for and to shed a drop of tear, how does the soul then depart in peace? Can someone wish for a situation where the body being taken on the garbage bin till the burial ground and being burned and buried like a helpless orphan, in spite of having dear ones and family? It is pathetically unimaginable. This is not because our family love us less, not because they lack concern, but only because of the fear of an uncalled guest that has arrived from across all countries. It enveloped the world with fear and just in few months, it began to take control over all of us.

Every corner of the world is now echoing its name all the time all as it is shaking the heart and minds of the humans. The name of this unfriendly guest is CORONA— the dangerous virus whose entry has loudly alerted all the countries of the world. The world has never seen something like this in the history before. The media and the people are constantly chanting its name and are constantly talking about it for many months now. With its arrival, there is absolute stillness on the streets. It's like WORLD WAR III. The world stands on one side and the unknown enemy, now a celebrity on the other side. No one knows from where it has come but it surely made a history! In a war, people come together and fight with the enemy; but now, people must stay away from each other to fight with it. Wars make people to step out and scare the enemy; whereas now, people should stay at home to scare this enemy. During the wars, people used to pick up whatever they see in front of them to attack. But in this war, people should not touch anyone or anything.

### Winning Together

There is a saying, "everything happens for our sake." We have been witnessing a world that is always on its heels, running behind wealth, having no time for dear ones and has almost forgotten what humanity is. But this novel guest is teaching us few lessons: to stay strong together in such disastrous times and to hoist the helping nature among humans. Until now, we have seen countries fighting with each other but now, no one calls themselves a Chinese, an Italian, an Egyptian or an Indian. We are co-fighters against Corona. What binds us together is the bond of human. There are no boundaries between the countries - we all are coming together as citizens of our planet Earth, the only religion is to be human and our only goal now is to save the humanity.

*Image : Kawal Wildlife Sanctuary*



Image : Kawal Wildlife Sanctuary

SUPRAJA NARRA
MSCS II year

# కరోనా కలకలం

ఈశాన్యము నుండి ఈదుతూ వచ్చి
ఇరుకులు సృష్టించి ఇంతకింతైంది
వాయువులో నిండిన వైరస్‌తో
నేడు వైరం తలపడుతోంది
కాలసర్పంవోలె కాటువేసి
నేడు కాటికి తోలేస్తుంది
కోట్లాదిమంది కార్మికులు నేడు
కడుపు భాదతో కాలం గడుపుతున్నారు
తిండి తిప్పలతో నేడు  రాజ్యం సతమతమౌతుంది
నేడు తామము ఉద్భవించు తుంది
ఆయుధాల వలె అగ్గిల ఎగిసిపడుతున్న వైనంలో
అధములై ఆత్మరక్షణ మరిచిన వైద్య సిబ్బంది
యుద్ధ ప్రాతినదికన ఔషదంకై రేయింబగళ్ళు శ్రమిస్తూ
శాస్త్రప్రపంచం తన ఔనత్యాన్ని చాటుతుంది
కరోనా రక్కసి కోరల నుండి రక్షించే పనిలో రక్షకభటులు
విధినిర్వహణలో నిమగ్నమైయ్యారు
కావున సందేహాస్పదమైన ఈ సమాజంలో
అంతు చిక్కని సమస్యలకు శాస్త్ర ప్రపంచమే దిక్సూచి!



Image : Garden Flowers, Chengal

M. VARSHA
ZMC I year

# నిజమే కదా మిత్రమా!

కల చెదిరిపోవచ్చు
వర్షం రాకపోవచ్చు
సినిమా ఆడక పోవచ్చు
ఇవన్నీ మనం ఊహించ వచ్చు
కానీ
ప్రపంచం ఆగిపోతుందని ఎవరైనా ఊహించారా?
ఊహించనిది జరగటమే జీవితం అనుకుంటే...
జరిగిన, జరుగుతున్న పరిస్థితిని
విపత్తు అనాలా? వినాశనం అనాలా?
లేక మహమ్మారి వికటాట్టహాసం అనాలా?
శుచి శుభ్రతలపై అవగాహన
తినే తిండిపై నియంత్రణ
అడుగుతీసి అడుగు వేయటానికి నిబంధనలు
వెరసి కొత్త లోకంలో జీవిస్తున్న అనుభూతి
డబ్బులేని వారికి ఇది ఒక పాఠమా?
అంటే ఉన్నవారికి ఇది గుణపాఠమా?
లేక ప్రపంచానికి ఇది ఒక సవాలు మాత్రమేనా?
కొద్ది కాలం తరువాత యధారాజా తధా ప్రజానేనా?
ఘంటసాల గారు చెప్పినట్లు
“ ఏ నిమిషానికి ఏమి జరుగునో ఎవరూహించెదరు?”



Image : Roadside Flowers, Kamareddy

# ఓసి కరోనా!

ఓసి కరోనా!
చినుకు చినుకులా చైనాలో మొదలైన నీ దండయాత్ర
రోగమేఘాలతో వేగంగా అన్ని ప్రాంతాలను కమ్మేస్తూ
ప్రపంచాన్ని నీ చిరునామాగా మార్చుకొని
వాయువునే నీ వాహనంగా చేసుకొని
దేహాలను నివాసాలుగా ఏర్పరచుకుంటూ
వీది వీధికీ వినాశనాన్ని పంచుతున్న
ఓసి కరోనా!
ఏమిచేయగలను నిన్ను ?
నీకు దూరంగా ఉండి నన్ను నేరుగా కాపాడుకోవటం తప్ప
దినదినము అలుపెరుగక అంతకంతకు వెరిగిపోతూ
ముట్టుకుంటే చాలు అంటుకుంటుందని పరుగు పెడుతూ
కలిసి ఉన్న మనుషుల మధ్య కంచె వేస్తూ
కొంచెం కొంచెంగా మా ఊపిరి తీస్తు
ఊరికి ఊర్లనే నాశనం చేస్తున్న
ఓసి కరోనా!
ఏమి చేయగలను నిన్ను ? నిలకడగా
ఇంట్లో ఉండి నన్ను నేను కాపాడుకోవటం తప్ప!
పుడమిపై పురుగు ఒకటి ఆవేశంతో ఉరకలు వేస్తూ
కనపడకుండా మమ్ముల్ని కాటువేస్తూ
మా జీవితాలను నిర్బంధంలోకి తోసి వేస్తూ
మా జీవితాల్లోని సంతోషాలను ఆవిరిగా మార్చి వేస్తూ
క్షణక్షణముకు ఒక్కొక్క ఆయువును కబళిస్తూ
పెను ప్రమాదంలో పడిన ప్రపంచపు
అంచున నించుని ఆర్తనాదాలు వింటున్నా
ఓసి కరోనా!
ఏమి చేయగలను నిన్ను ?
నిను అంతము చేయగలననే
ఆత్మ విశ్వాసముతో చెపుతున్నా
జనులందరినీ వదిలి పారిపోయి
కానరాని లోకంలో దాగిపో !
మా జనులంతా నిన్ను తరిమి కొడతారు
పాతాళ లోకానికి !

**S. MEENA**
MPC II year



Image : Rainy Evening, Chengal

G. PRAVALIKA
ZMC I year

# ఓ కరోనా...!

ఓ కరోనా...!
మా హెడ్మాస్టార్‌లోని గాంభీర్యం నీలో ఉంది
మా లెక్కలమాస్టార్‌లోని కఠినత్వం నీలో ఉంది
మా తెలుగు మాస్టార్‌లోని చాదస్తం నీలో ఉంది
మా సైన్సు మాస్టార్‌లోని చురుకుదనం నీలో ఉంది
మా భూగోళం మాస్టార్‌లోని బుద్ధి నీలో ఉంది
కానీ ఏం లాభం?
మా మాస్టార్లు విజ్ఞానం పంచుతారు
మమ్ముల్ని ప్రపంచం వాకిట్లో ఉంచుతారు
మరి నీవు
రోగాన్ని పంచుతావు
ప్రపంచానికి మమ్ముల్ని దూరం చేస్తావు
నీ దరిద్రం ఏంటో తెలుసా?
ప్రపంచం అంతా నిండి ఉన్నావు నీవు
కానీ ఇల్లే ప్రపంచం మాకు
ఇంత మిడిసి పడుతున్నావు

మా అమ్మలాంటి అనురాగం నీలో ఉందా?
మా నాన్నలాంటి భరోసా నీలో ఉందా?
అమ్మ మమ్ముల్ని తీర్చి దిద్దుతుంది
నాన్న తాను కరుగుతూ మాకు వెలుగునిస్తాడు
అంతటి గొప్ప హృదయం
నీకు లేదని మాకు తెలుసు
నీ కర్మ కాకపోతే
సంస్కారం ముందు పుట్టి తర్వాత మేం పుట్టాం
చేతులెత్తి నమస్కరిస్తాం
కానీచేజేతులా నిన్ను ఆహ్వానించం
శుచి శుభ్రత ముందు పుట్టి తర్వాత మేం పుట్టాం
ఆరడుగుల దూరంలో ఉంటా కానీ
అష్ట దరిద్రానివి నిన్ను ఆలింగనం చేసుకోం
అయినా ఎవరో లాక్‌డౌన్ పెట్టటం ఏంటి?
పీతల కథకు వారసులం
తెలుగునాట నీ పప్పులేం ఉడకవు..!!

Image : Rainy Evening, Chengal



# కరోనా వెళ్ళు సరేనా!

కాలు బయట పెట్టనీవు కడుపునిండ తిననీవు
గాఢనిద్రలో కమ్మటి కలలనైనా కననీయవు
కరోనా కరోనా కరోనా కఠినత్వానికి నీవే నమూనా!
ఎక్కడ పుట్టావో ఏమో! ఇక్కడడుగు పెట్టావు
ఎవరు పిలువకున్నను తగుదునంటూ వచ్చినావు
కరోనా కరోనా కరోనా! కనీసం మనసులేని దానా!
తుమ్మున తొంగుంటావు! దగ్గున దాగుంటావు
ఉమ్ములోన నిలిచి నా ఉనికి ఇదే అంటావు
కరోనా కరోనా కరోనా! కనబడని మృత్యువంటే నీవేనా ?
కలల నేల రాల్చుతావు కాంక్షలను బలిచేస్తావు
కల్లోలం సృష్టించగ యముని రూపు దాల్చుతావు!
కరోనా కరోనా కరోనా! క్రూరమైన చూపులున్నదాన !
చేతులను కడుక్కుంటాం పరిశుభ్రత పాటిస్తాం
భౌతిక దూరాల నిలిచి బహు జాగ్రత్తగా ఉంటాం
కరోనా కరోనా కరోనా! నీవింక నడిచి వెళ్ళు సరేనా!

K. SANDHYA RANI
ZMC I year


Coming Soon
Telescope Issue 2
September 2020
For the Issue 3, December 2020
Send in your entries to:
telescope.deepu@gmail.com

“Water does not resist. Water flows. When you plunge your hand into it, all you feel is a caress. Water is not a solid wall, it will not stop you. But water always goes where it wants to go, and nothing in the end can stand against it. Water is patient. Dripping water wears away a stone. Remember that, my child. Remember you are half water. If you can't go through an obstacle, go around it. Water does.”

— *Margaret Atwood, The Penelopiad*





*Design, Editing & Photographs by:*

*Sandhya Deepthi*

*Telugu Typing & Editing*

*Chitti Babu*

*Special Thanks to:*

*Ravi Prasad*
RK Digitals, Nizamabad

*Dr Sneha Latha*
Principal, TSWRDC, Nizamabad

*Dr R S Praveen Kumar*
Secretary, TSWREIS